క్లుప్తంగా

ఆలయంలో నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం నుంచి శరన్నవరాత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారికి విశేష ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మద్యపాన నిషేధంపై తీర్మానం

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని గట్టికల్, పాతర్లపాడు గ్రామాలలో బుధవారం మద్యపాన నిషేధంపై తీర్మానాలు చేశారు. ఆయా గ్రామాల్లోని బెల్ట్ దుకాణాలతో విచ్చలవిడిగా మద్యం వ్యాపారం జరిగి యువకులు మద్యానికి బానిసలు అవుతున్నారని, తక్షణమే మా గ్రామాల్లో మద్యపానాన్ని నిషేధిస్తున్నామని యువకులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు కలిసి తీర్మానాలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేశారు.

మండలంలో గ్రామ సభలు



గ్రామసభలో వివరాలను వెల్లడిస్తున్న కార్యదర్శి నారాయణమూర్తి

అర్వపల్లి : మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో స్వచ్ఛతా హీ సేవ ప్రాముఖ్యతను వివరించారు. గ్రామాల్లో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు తమవంతు సహకారం అందించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పవన్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, సామాజిక ఆరోగ్య అధికారి బిచ్చునాయక్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

అర్వపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయ నున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మండ ల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లపై చర్చించారు. అ నంతరం విగ్రహ ఏర్పాటుకు పలువురు దా తల నుంచి విరాళాలను సేకరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తాడూరి యాదగిరి, గిరి, మల్లిఖార్జున్, రాములు, మురళి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సంబరంగా ఎంగిలిపూల బతుకమ్మ

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగను బుధవారం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో మహిళలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆలయాల వద్ద, ప్రధాన కూడళ్లలో ఒక చోట చేర్చి ఆడి పాడి సందడి చేశారు. అనంతరం గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షినెట్‌వర్క్



సూర్యాపేట : సద్దుల చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత తదితరులు



సూర్యాపేట : సద్దుల చెరువులో బతుకమ్మల నిమజ్జనం



సూర్యాపేట : బతుకమ్మతో టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి దంపతులు





సూర్యాపేట : సద్దుల చెరువు వద్దకు బతుకమ్మలతో..



సూర్యాపేట : సద్దుల చెరువు వద్ద ..



తుంగతుర్తిలో..



సూర్యాపేట : బతుకమ్మల వద్ద పూజలు చేస్తున్న మహిళలు



సూర్యాపేట : బతుకమ్మలతో వస్తున్న మహిళలు



పెన్‌పహాడ్‌లో..



నూతనకల్ : చిల్పకుంట్లలో..



సూర్యాపేట : సద్దుల చెరువు వద్ద ..



మద్దిరాల : కుంటపల్లిలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు



తుంగతుర్తి : కొత్తగూడెంలో బతుకమ్మలతో కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ



సూర్యాపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అర్వపల్లి : బతుకమ్మలతో వస్తున్న మహిళలు



నాగారం : పస్తాలలో ..



తిరుమలగిరిలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు, చిన్నారులు

అన్నదానం చేయడం అభినందనీయం



అన్నదానం చేస్తున్న కొప్పుల వేణారెడ్డి, చెవిటి వెంకన్నయాదవ్

సూర్యాపేటటౌన్ : స్నేహితులంతా కలిసి మహాలయ అమావాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని జిల్లా పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని బ్లూ సీ కేఫ్ సమీపంలో గుండా వెంకన్న మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, సంతోషిమాత దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్త, మురళీధర్, శ్రీనివాస్, మిత్రబృందం, నాయకులు తదితరులు ఉన్నారు.

డీఎస్సీలో నాగేందర్‌కు పీడీ ఉద్యోగం



చెరుకు నాగేందర్

అర్వపల్లి : ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జాజిరెడ్డిగూడెం మండలంలోని వేల్పుచర్ల గ్రామానికి చెందిన చెరకు తిరుపతయ్య–భారతమ్మల కుమారుడైన నాగేందర్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగం సాధించాడు. 63మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచారు. కాగా జిల్లాలో ఉన్న ఒకే ఒక పీడీ పోస్టుకు నాగేందర్ ఎంపికయ్యారు.

బతుకమ్మ పాటల పుస్తకం ఆవిష్కరణ



బతుకమ్మ పాటల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గుంటకండ్ల సునీత తదితరులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలో శ్రీవాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం ప్రచురించిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని బుధవారం ఎస్ ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగకు ముఖ్యంగా కావాల్సింది పాటలని, అలాంటి పాటలు పుస్తక రూపంలో దొరకడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఉప్పల లలిత ఆనంద్, మొరిశెట్టి సంధ్యారాణి, గండూరి పావని, నిమ్మల స్రవంతి, సల్మామస్తాన్, విజయ, వల్దాస్ సౌమ్య, ఆకుల రాధిక, నీరజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



సూర్యాపేటటౌన్: నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు



సూర్యాపేటటౌన్ : ఎస్పీ కార్యాలయంలో..

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ బి.శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

గాంధీ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీలు నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నర్సింహచారి, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఐ నరసింహ, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ పాండరి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితెందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జటంగి వెంకటేశ్వర్లుయాదవ్, జంపాల వెంకటేశ్వర్లు, కాసుల వీరపస్వామి, వెంకన్న, సైదులు, సత్యం, ఈదయ్య ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

సూర్యాపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సంకినేని అరుణ్‌రావు, ఎండీ అబీబ్, చల్లమల నర్సింహ, పలస మల్సూర్‌గౌడ్, షేక్ సలీంపాష పాల్గొన్నారు.

తిరుమలగిరి : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, కమిషనర్ బుచ్చిబాబు, కౌన్సిలర్లు రఘునందన్‌రెడ్డి, జితేందర్, నరోత్తమ్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల వ్యాప్తంగా బుధవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, ఎంపీడీఓ పవన్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ రవీందర్, ఎంపీఓ సంజీవయ్య, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ధార శ్రీనివాస్, ఎంపీఓ మారయ్య, సూపరింటెండెంట్ ముత్తయ్య, ఏపీఓ రవి, సురేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలో మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగూరి రమేష్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

తుంగతుర్తి : మండలంలో మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి, బండరామారం గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, రాములు, నాయకులు శ్రీనివాస్, నాగన్న, వెంకన్న ఉన్నారు.

నూతనకల్ : మండలంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్, ఎంపీడీఓ, అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మున్సిపల్ కార్యాలయంలో పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ అనసూయ



నాగారం : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



తుంగతుర్తిలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



నూతనకల్ తహసీల్దార్ కార్యాలయంలో..



చివ్వెంల : సూర్యాపేటలోని బీజేపీ కార్యాలయంలో..



పెన్‌పహాడ్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



అర్వపల్లి : పర్సాయపల్లిలో..

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్ : కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు నిర్వహించాలని చూడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామంలో పార్టీ గ్రామశాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం జమిలి ఎన్నికల నినాదం తీసుకువచ్చి దేశ సమైక్యతకు ప్రధాన భూమిక ఉన్న ఫెడరల్ వ్యవస్థకు నష్టం చేయాలని చూస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాలు సమైక్యంగా బీజేపీ ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా హైడ్రా పేరుతో హడావుడి చేస్తుందన్నారు. తిరుమలగిరి–భక్తాళాపురం, భక్తాళాపురం–నేలమర్రి, గాజులమల్కాపురం వరకు బీటీ రోడ్డుకు రూ.3కోట్ల 70లక్షలు మంజూరు అయినప్పటికీ ఇంత వరకు పనులు చేపట్టలేదని పనులు వెంటనే చేపట్టాలన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వీరబోయిన రవి, నెమ్మాది అడివయ్య, నెమ్మాది పేరయ్య, రమేష్, గోపాల్దాసు సైదులు, సోమయ్య, నవీన్, గోపయ్య, శ్రీరాములు, రాములమ్మ, భిక్షం, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

మూడు ఉద్యోగాలు సాధించిన జోగం నరేష్



నాగారం : మండలంలోని ఈటూరు గ్రామానికి చెందిన జోగం నరేష్ ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) విభాగంలో జిల్లా 12వ ర్యాంక్, సెండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) ఉద్యోగాలు సాధించాడు. అలాగే మూడు నెలల క్రితం ప్రకటించిన గురుకుల ఫలితాల్లో సోషల్ విభాగంలో జోన్ మొదటి ర్యాంక్ సాధించి గురుకుల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. జోగం నరేష్ ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచాడు. దీంతో అతడిని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

100 కేజీల బెల్లం, 3 లీటర్ల సారా పట్టివేత

హుజూర్‌నగర్: సారా తయారీకి ఉపయోగించే బెల్లంతో పాటు సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని వారి నుంచి 100 కిలోల బెల్లం, 2 ద్విచక్ర వాహనాలు, 3 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన దుగ్గి శ్రీనివాస్ బైక్‌పై 3 లీటర్ల సారా, 50 కేజీల బెల్లం తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు కాల్వపల్లి వద్ద ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్‌కు చెందిన షేక్ అబ్దుల్లా బైక్‌పై 50కేజీల బెల్లం తరలిస్తుండగా రాయనిగూడెం శివారులో పట్టుకున్నారు. పట్టుబడిన బెల్లం, సారాతో పాటు 2ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

నల్లబెల్లం, పటిక పట్టివేత

నూతనకల్: సారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటికను ఆటోలో తరలిస్తుండగా పోలీసులు బుధవారం తెల్లవారుజామున నూతనకల్ మండల కేంద్రంలో పట్టుకున్నారు. ఎస్ఐ మహేంద్రనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండలం దోనబండ తండాకు చెందిన లకావత్ హరిసింగ్, మహబూబాబాద్ జిల్లా చినగూడూరుకు చెందిన భూక్య మల్సూర్ ఆటోలో 4 క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజీల పటికను సూర్యాపేట నుంచి తుంగతుర్తి వైపు తీసుకెళ్తుండగా.. నూతనకల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన నల్లబెల్లం, పటికను సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.